# నెరిసిన హోంగ్రే



— 'హేమ(బా'

"మరేం — నువ్వేమో చెయ్యవుగా? ఆవిద అంది— మీ అమ్మ చెయ్యదులే. రోజూ నేను చేసి పెడతాను. తిందువు గాని రా! అని."

"ఇంకేం? అన్నం కూడా అక్కడే తిను" అన్నాను విసుగ్గా హాండ్‌బాగ్ బల్ల మీద జారవిడుస్తూ.

వాడు వెంటనే నా మొహం వంక చూచి — "అమ్మా! నాకేం — తెలిసనుగా? అని ఈ వేళ నేను బాణాలు చేయలేదు!" అన్నాడు.

"అదా సంగతి! అందుకే ఇంటా విడకీ, నీకూ నేస్తం కుదిరింది" అన్నాను.

మా వాకిట్లో అప్పుడే ఎదుగుతున్న రెండు కొబ్బరి చెట్లు గేటుకి రెండు వైపులా ఉన్నాయి. నాని బడినించి రాగానే వాటి ఆకులు తుంపి చీల్చి ఆ పుల్లతో బాణాలు చేసి నలువేపులా ఎవరికో తగిలేలా వేసి ఓ తగువు రెడీగా పెట్టడం అలవాటు. వాటి కొమ్మల్ని పట్టుకు ఉయ్యాల లాగా ఊగడం ... మొన్న ఆదివారం వాకిటి నిండా కొబ్బరి ఆకులూ, పుల్లలే! కొబ్బరి పుల్ల బాణంలా బ్లేడుతో చెక్కి పై వరండాలోకి విసిరేశాడు. వరండాలో కూర్చుని ఎవరితోనో మాట్లాడుతున్న ఇంటాయనకి అదికాస్తా తగిలింది. ఆయన వంగి చూచి ఓ చూపుతో క్షమిస్తే, ఇంటావిడ దాన్ని సాగదీసి గత చరిత్ర అంతా తిరగేసి యుద్ధకాండ ప్రారంభించింది. నేను ఆవిడతో పోటీ చేయలేక మా వాడికి రెండు తగిలించాను. దాని ఫలితం రెండు రోజుల నించి బాణాలు లేవు. అందుకే ఆవిడ స్వీటు కూడా పెట్టింది. ప్రతి మనిషిలో మానవత్వం దాగే ఉంటుంది. కొందరికి సహజంగానూ, కొందరికి కృత్రిమంగానూ బయట పడుతూ ఉంటుంది. మామూలుగా ఎప్పుడూ పిల్లలని దగ్గిరికి తీయని వాళ్ళు, ఇంకొకరెవరైనా వాళ్ళని కొట్టినప్పుడు, కేకవేసినప్పుడు దగ్గిరికి తీసి వాళ్ల మనసులోని ప్రేమ వెలారుస్తారు. అలాటి కోవకు చెందిందే మా ఇంటావిడ. అందుకే నే కొట్టానని వాణ్ణి లాలించడం ప్రారంభించింది. ఇదీ ఒకందుకు మంచిదే! వాళ్ల కొబ్బరి చెట్లు మాట ఎలా ఉన్నా రోజూ తగువులు తీర్చే బాధ నాకు తప్పింది.

లోపలికి రాగానే నాని పొద్దున్న ఊడ తీసి పెట్టిన రైలు బండి మరమ్మత్తులో మునిగిపోయాడు. నేను కూడా వంట ఇంటి మరమ్మత్తులో మునగాలి. అలసటతో కళ్లు మూతలు పడుతున్నాయి. ఇప్పుడెవరయినా అరకప్పు కాఫీ ఇస్తే దాని విలువ ఇంత అని చెప్పలేం! కాని ఎవరిస్తారు?

వంటింటి తలుపు తీశాను. పొద్దున్న హడావుడిగా వదిలి వెళ్లిన కంచాలు అలాగే ఉన్నాయి. మెతుకులన్నీ ఎండిపోయాయి. కంచాల చుట్టూ పెరుగు మరకలు, పులుసు చుక్కలు నేలకు పట్టిపోయాయి. ముందు ఇవి తీస్తే గాని వంటింట్లో నడవటానికి ఖాళీ రాదు.

పని అవిడ ఇంకా రాలేదు. ఇక ఎగేసినట్లే! ఆఫీసుల్లో ఉద్యోగాలు చేసే వాళ్ళ సెలవు పెట్టడానికి ఆలోచిస్తారు కాని మా మంగమ్మ మాత్రం నెలకి వారం రోజులు చెప్పాపెట్టాకుండా మాని పారేస్తుంది. ఈయన అప్పుడప్పుడూ ఇంట్లో ఉంటూ ఉంటారు. ఈవేళ రాగానే చెప్పేస్తాను ఖచ్చితంగా — ఈ


ఇదుగో! నోటికంతా రక్షణ చేకూర్చే

టూత్ పేస్ట్ - నీమ్

నీమ్ టూత్ పేస్ట్ మీ పళ్ళను శుభ్రపరచడమే గాదు, నీమ్ టూత్ పేస్ట్‌లో ఆరోగ్య ప్రదాయిని వేప (నీమ్)కు వుండే అద్భుత లక్షణాలన్నీ వున్నాయి. పళ్ళను గట్టిపరిచి చిగుళ్ళకు రక్షణ చేకూర్చి, దుర్వాసనను నివారించి, మీ నోటిని సర్వదా స్వచ్ఛంగా వుంచుతుంది.




కలకత్తా కెమికల్ వారి ఉత్పత్తి

తిరుగుడు ఉద్యోగం మానెయ్యమని. సాయంత్రం వేళ ఇంటి పట్టున ఉండి కష్టం, సుఖం చెప్పుకోవటానికి లేకుండా పాడు ఉద్యోగం. సంసారుల కిలాటి ఉద్యోగాలేమిటి? మొన్న నానిగాడికి సుస్తీ చేస్తే డాక్టరు చుట్టూ పగలు, సాయంత్రం తిరగలేక తల ప్రాణం తోకకి వచ్చింది. నిర్మలా, నీరజా నావల్ల కాదంటే నా వల్ల కాదన్నారు. ఇలాటి వన్నీ సర్దుకు చచ్చిపోతాంటే అంతా అయాక వచ్చి "చ్చొ, చ్చొ! పాపం, ఒక్కర్తివి ఎంత బాధపడ్డావో! నే నక్కడున్నానన్న మాటే గాని ప్రాణం అంతా ఇక్కడే ఉంది" అని రెండు చిలుక పలుకులు పలుకుతారు. ఇహ అదేం కుదరదు. చేస్తే ఊళ్లో ఉద్యోగం చేయాలి, లేకపోతే లేదు. అయినా పోనీ, తను చేసేవి చాలక నన్ను కూడా ఉద్యోగం చేయమని ప్రోత్సాహం. చేరేదాకా దుంప తెంపారు. పైగా పెద్ద ఉపన్యాసం — ఇద్దరూ ఉద్యోగం చేసి పిల్లల భవిష్యత్తుకి బంగారు బాట వేయాలని, పెద్దవాళ్లయ్యాక వాళ్లు తమ చిన్నతనాన్ని గుర్తుచేసుకొని అసంతృప్తి చెందకూడదని.

సావిట్లో చెప్పులు చప్పుడవుతున్నాయి. పిల్లలు వచ్చినట్లున్నారు. అరుగో, రానే వచ్చారు. వస్తూనే కారియర్‌లు పడేసి గోడకి జారగిల బడ్డారు. వనజ పాలు కాచి, డికాక్షన్ వేసి, పిల్లలందరికీ బోర్నవిటా ఇచ్చింది. నానిగాడు పంచదారతో — చూపుడు వేలుతో విన్యాసాలు చేస్తున్నాడు. బోర్నవిటా తాగి హాలులోకి వెడుతూన్న ఆడపిల్ల కాలు తగిలి వనజ కాఫీ కప్పు నేలపై దొర్లింది.

"అబ్బబ్బ! ఏం పిల్లలురా! ప్రాణం తీసేస్తున్నారు. కాచుకొన్న కాఫీ తాగే ప్రాప్తం లేదు" అని ఉసూరుమంటూ మళ్లీ కాఫీ కలుపుకొన్నాను.

* * *

పిల్లల కారియర్లు—కాఫీ సామాను, అన్నీ కలిసి గంపెడయాయి. ఇంకొక్క అరగంట దాటితే పిల్లలు అన్నంకోసం గోల చేస్తారు. పెట్టకపోతే నిద్రాదేవి ఒడిలోకి జారిపోతారు. ఇక వాళ్లని లేపి తినిపించడం బ్రహ్మతరం కాదు. ఈ గిన్నె లెప్పుడు తోమేది? అన్నం ఎప్పుడు వండుకొనేది? అనుకొంది వనజ. కొంగు నడుముకు దోపుకొని పనిలోకి చార పడింది వనజ. ఖరీదయిన చీర మ్మాడుపుగా ఉంది. లేతరంగు. మాసిపోతుందేమో? ఆఁ అంతగా అయితే చాకలివానికి పారేద్దాంలే! ప్చ్! కాని సంవత్సరం అయిందిగా? అనుకొని అంట్ల దగ్గర చతికిలబడింది వనజ.

'సుఖం అంటే ఏమిటి, టీచర్?' మధ్యాహ్నం కుర్రవాడు వేసిన ప్రశ్న మళ్లీ చెవుల్లో మారు మోగింది. భర్త మెడికల్ రిప్రజెంటేటివ్. అట్లా ఇట్లా నెల తిరిగే సరికి ఆరువందలు చేతికొస్తాయి. తనో రెండు వందలు తెస్తుంది. అయినా ఏం సుఖం? హాయిగా ఏడు గంటల దాకా పడుకొందామంటే ఒక్క రోజు కుదరదు కదా! పొద్దున్నే అయిదు అవకుండా లేస్తేనే పిల్లల పని, తన పని అయి తొమ్మిదిన్నరకి బయటపడ గలుగుతుంది. మళ్లీ సాయంత్రం వంటా వార్పూ. ఆయనకేం? హాయిగా టింగు రంగా అంటూ ఊళ్లు తిరిగి వస్తారు. దగ్గర ఉన్నప్పుడు రెండు రోజులు కల్లబొల్లి కబుర్లతో మరిపిస్తారు. ఈ బాధలు ఆయనకేం? ప్రాణం విసిగి ఒక్కోసారి ఎక్కడికేనా పారిపోదాం అనిపిస్తూంటుంది. వనజ ఆలోచిస్తూ గిన్నెలు తోమి వంట పూర్తిచేసింది. పిల్లలను పిలిచి భోజనాలు పెట్టి తనూ తిన్నది. పగలంతా అలిసిపోయిన పిల్లలు పక్క చూడగానే నిద్ర పోయారు. వనజకు నిద్ర పట్టలేదు. కాసేపు ఏదయినా పుస్తకం చదువుదామని తీసింది. పేజీలు తిరుగుతున్నాయి కాని కథ మనసు కెక్కడం లేదు. మళ్లీ మధ్యాహ్నం కుర్రవాడు వేసిన ప్రశ్న మనసులో మెదిలింది — 'సుఖం అంటే ఏమిటి, టీచర్?'

తనకు ఉద్యోగం రాగానే మేనత్తకు ఉత్తరం వ్రాసింది వచ్చి తనకు కాస్త సహాయంగా ఉండమని. అంతే! అంతకు ముందు వచ్చి 'నెలకి నెలలు' కూర్చుని తన చేత చేయించుకొన్న మనిషి ఒంట్లో బాగా లేదని, ఇల్లు కప్పించాలని రకరకాల సాకులు వ్రాసింది. అయినా వాళ్లని ఎందుకనుకోవాలి? పెళ్లాం బిడ్డల సంగతి పట్టకుండా తిరిగే ఆయన్ని అనుకోవాలి గాని. ఎంత సంపాదిస్తే ఏం సుఖం లేకపోయాక! ఇలా వనజ ఆలోచిస్తూండగానే వీధి తలుపు టిక్, టిక్ మని శబ్దం అయింది. 'అరే అనుకొంటూండగానే వచ్చారే! అన్నం వండాలేమో మళ్లీ?' అనుకొంటూ తలుపు తీసింది వనజ. వాకిట్లో నిలుచున్నది భర్త కాదు. ఇరవై ఏళ్ల అమ్మాయి. రూపు రేఖలు ఎక్కడో చూసి నట్లున్నాయి కాని గుర్తు రావటం లేదు.

"నేను పిన్నీ, రాధని! గుర్తు పట్ట లేదా? మాది విస్సన్నపేట!" అంది ఆ అమ్మాయి చొరవగా.

"ఓహో అలాగా! రండి లోపలికి" అంది వనజ.

విస్సన్నపేటలో వనజ భర్తకి దూరపు బంధువు లెవరో ఉన్నారు. ఎప్పుడో ఒకసారి ఆయన వచ్చి రెండు రోజులు ఉండి వెళ్లాడు కూడా! వాళ్ల అమ్మాయే కాబోలు! అనుకొంది వనజ.

మనసులో విపరీతమయిన విసుగు దాచుకొంటూ ఆ అమ్మాయి కూర్చుందో లేదో కూడా చూడకుండా వంట ఇంట్లోకి వెళ్లి స్టౌ వెలిగించింది. ఇంతలో రాధ గుమ్మం దగ్గిరికి వచ్చి — "ఏమిటి, పిన్నీ! ఇంకా వంట కాలేదా?" అంది.

భలే పిల్లే! అర్ధరాత్రి దాకా వండుకుంటూ కూర్చుంటాననుకొందా! పాడు ప్రశ్నలు అని మనసులో అనుకొంటూ —

"ఆఁ_ అయింది. భోజనాలయి పిల్లలు నిద్రపోయారు కూడాను" అంది.

"మరి బాబాయి?"


"ఊళ్లో లేరు. ఎప్పుడూ కాంప్ లేగా?"

"అయితే నా కోసం వంట మొదలెట్టావా, పిన్నీ! నే భోజనం చేసే వచ్చా! కాసిని మంచినీళ్లు తాగుతా, ఈ కూజాలోవి తాగవ్వా" అని రాధ తనే కూజా వంపుకొని మంచినీళ్లు తాగింది.

వనజ స్టౌ ఆర్పి తలుపు గడియవేసి పడక గది వేపు దారితీసింది. పిల్లలని

మాదాగుడి

ఫోటో — సి. శ్రీనివాస గాంధీ (చిత్తూరు)



పర్చి ఒక మంచం ఖాళీచేసి, దుప్పటి దులిపి, "దీనిమీద పడుకో" అంది.

రాధ వచ్చి —

"పడుకోవటానికేంలే, పిన్నీ! నీతో ఒక ముఖ్య విషయం చెప్పమని అమ్మ పంపింది" అంది.

"నాతోనా? ఏమి టది?" అంది వనజ ఆశ్చర్యంగా.

రాధది సహజంగా అందమైన ముఖం. ఆ అమ్మాయి విశాల నేత్రాలే ఆ ముఖానికి కొత్త అందం తెచ్చి పెట్టాయి. రాధ కంటి రెప్పలు కిందకి వాల్చి అంది:

"నేను చదువుకోవా లనుకొంటున్నాను, పిన్నీ!"

వనజ తెల్లబోయి — "ఇప్పుడా! ఏం చదువుతావు?" అంది.

"ఏదో ఒకటి" అంది రాధ వాలు చూపులతోనే.

"చదువుకో. అయినా మీ నాన్నగారు పెళ్ళిచేస్తా రేమో!" అంది వనజ.

ఆ అమ్మాయి బుగ్గలు కదిలి ఎరుపెక్కాయి. అభిమానపు తెరలు కదిలాయి. ఇంకా కిందికి చూస్తూనే —

"ఇప్పు డెలా?" అంది.


"ఏం?" అంది వనజ.

"నీకు తెలియదా, పిన్నీ! మా నాన్న ఫ్యాక్టరీలో వ్యాజ్యం ఓడిపోయారు. అప్పటి నుంచి మా స్థితి —" అని ఆపేసింది రాధ.

వనజకు అప్పుడు కాని తెలివి రాలేదు. ఆ అమ్మాయిని పరీక్షగా చూసింది. చెవులకి మకిలి పట్టిన మూడు రాళ్ల దుద్దు లున్నాయి—రోల్డుగోల్డువి. పెద్ద పెద్ద పువ్వులున్న వాయిలు జాకెట్టు, ఎరుపు ఆకుపచ్చ కలిపి కలనేత నేసిన ఓణీ, స్పన్ సిల్కుది. పాతది కాబోలు వెలిసిపోయింది. శంఖం లాటి రాధ మెడ దగ్గిర నీటి పాయలా వంపు తిరిగి, ఒదిగి ముడతలు పడిఉంది. రాధ విశాలనేత్రాలు స్వచ్ఛతనూ, స్ఫూర్తినీ నలువైపులా ప్రసరిస్తున్నాయి. ఎన్ని రోజులుగానో ఉతికి ఆరగట్టి వాడుతున్నట్లుగా అక్కడక్కడా బాగా వెలిసి తెల్ల చారలు కనిపిస్తున్నాయి. ఓణీ మీద. అంచు నలుపు అట్టే తగ్గలేదు వనజ ఒంటి రంగుకి అందం లేకపోయినా పోటీగా మాత్రం ఉంది. వనజ శరీరంపై విర్రవీగుతున్న యౌవన శోభ నా ముందు ఈ రంగు లెంత! అని ఛాలెంజి చేస్తున్నట్లుగా ఉంది. చేతికి రెండే రెండు ఎర్రటి గాజు లున్నాయి. కొద్దిగా పక్కకి తిరిగి కూర్చున్న రాధ జడ కుడి భుజం మీదుగా వచ్చి, కొసలతో మంచాన్ని తాకుతూంది. పిల్ల ఊడదీసిన పరికిణీ, కుట్లు ఊడదీసినంత మేరా రంగు ముదురుగా ఉండి, అతుకు వేసినట్లుగా ఉంది. ఇంకా పరికిణీ, ఓణీ లేమిటి? పెళ్ళి వయసు దాటిపోతున్నా పెళ్ళి చేయలేని తలిదండ్రులు వాళ్ళకి వీలయిన్ని రోజులు ఓణీలు వేసి, 'ఇంకా ఈడు మించి పోలేదు. ఓణీలేగా వేసు కొంటూంది?' అని తమలో తాము తృప్తిపడటానికి కామోసు ఓణీలు వేయిస్తూ ఉంటారు. వనజ వేసుకొన్న ఓణీ కొన్నది కాదు. చీర చింపి వేసుకొన్నట్లుగా ఉంది. ఈడొచ్చిన ఆడపిల్లలు చీర కట్టుకొని ఇంట్లో ఆరిందాలా తిరుగుతూంటే చూచి భరించ లేరేమో తలిదండ్రులు!

లతాంగి

చిత్రం — ఎమ్. ప్రేమ్‌కుమార్ (మామిళ్ళగూడ)



వనజ శ్రద్ధగా తనవంకే చూడటం గమనించిన రాధ, సరిగా ఉన్న పమిటనే మరో సారి సర్దుకొంది. కంటిరెప్పలు కిందికి వాల్చి, "నాకు చదువు చెపుతావా, పిన్నీ?" అంది. ఆ అమ్మాయి ముఖ భంగిమ వనజని ముగ్ధురాలిని చేసింది. ఏమి అడుగుతూందో వినిపించుకోలేదు వనజ. "ఊఁ" అంది తెలియకుండానే.

రాధ కళ్లెత్తి పైకి చూసింది. కళ్లెత్తితే చాలు కనకాభిషేకాలు అన్నట్లున్నాయి చూపులు.

మళ్లీ రాధ — "నాకు చదువు చెపుతావా, పిన్నీ?" అంది.

వనజ మనసు కరిగి నీరయింది. మన్మథుడి తూణీరంలా ఉన్న ఈ పిల్లకి ఈపాటికి పెళ్ళి అయి ఉండ వలసింది. భర్త నీడలో ఒదిగి సర్వ సౌఖ్యాలూ అనుభవించ వలసిన ఈడులో, ఈ పిల్ల దారి లేక పలకా బలపం చేత పుచ్చుకుని చదువుకు తయారయింది అనే భావన వనజని కదిలించి వేసింది. ఈ పిల్లే ధనవంతుల ఇంట్లో ఉంటే, ఆ సొబగులు చిందే శరీరంపై విలువైన వస్త్రాలు, నగలు అలంకరించుకొంటే చూడటానికి రెండు కళ్ళూ చాలేవా! అనిపించింది వనజకి. వెంటనే— "చెబుతాను, రాధా! అలాగే! కాని" అని ఆగిపోయింది.

"వారాని కోసారి వస్తాను, పిన్నీ! పాత పాఠాలు అప్పగించి కొత్తవి నేర్చుకు వెళతాను" అంది రాధ ఉత్సాహంగా.

"పోనీ, ఇక్కడే ఉండి చదువుకో రాదూ?" అంది వనజ.

"భలేదానివి, పిన్నీ! నీ కున్న పనికి చాలకనా? అయినా, నే నిక్కడ ఉంటే ఎలా?" అంది రాధ.

"ఏం?" అంది వనజ అర్థంకాక.

"మా అమ్మ కిప్పుడు ఏడో నెల."

'హతోస్మి' అనుకొని వనజ— "అసలింతకీ మీరు అప్పచెల్లెళ్లు, అన్నదమ్ములు ఎంతమంది?" అంది.

"మొత్తం అయిదుగురం. నేను రెండో దాన్ని" అంది రాధ.

"సరే. కావలసిన పుస్తకాలవి తెచ్చుకో" అంది వనజ.

ఇంకా రాధ ఏదో చెప్పాలనుకొంటూంది. అభిమానంతో మొహం కందగడ్డ అవుతూంది. కాని, మాట పైకి పెగలడం లేదు. బహుశా డబ్బు సంగతి అయి ఉంటుంది.

"డబ్బు ఏదయినా కావాలంటే బాబాయి నడిగి పంపిస్తానని మీ అమ్మతో చెప్పు, రాధా!" అంది వనజ.

రాధ అతి సంతోషంగా తలఊపింది. కళ్ళు కాంతిపుంజాలయి మెరిశాయి. ఈ కాంతుల్ని దోచుకొనే భాగ్యవంతు డెవరో కదా! ఆ భాగ్యవంతుడు ప్రత్యక్ష మయ్యే లోపల ఈ కాంతి వెలా తెలా పోకుండా ఉండాలి అనుకొంది వనజ. ఇంతలో వాకిట్లో గస్తీవాని కర్రచప్పుడు వినిపించింది. ఒంటిగంట దాటిందన్న మాట. "చాలా పొద్దుపోయింది. ఇక పడుకో, రాధా" అంది వనజ.

రాధ ఒదిగి నిద్రపోయింది. వనజకు నిద్ర కాస్తా పోయింది. కిటికీలోంచి ఆకాశం వంక చూస్తూ కూర్చున్నది. ఆకాశంలో అక్కడక్కడా నక్షత్రాలు మినుకు మినుకు మంటున్నాయి. మళ్ళీ మధ్యాహ్నం క్లాసులో కుర్రవాడు వేసిన ప్రశ్న—"సుఖం అంటే ఏమిటి, టీచర్!" అనేది—చెవుల్లో మోగింది.

పాపం, రాధ అటు పెళ్ళి కాక, ఇటు చదువు లేక అసహాయురా లయిపోయింది. నిర్మల, నీరజ అమాయికంగా నిద్రపోతున్నారు. తన పిల్లలు అలాటి స్థితిలో ఉంటే చూడగలదా తను! భర్తతో పోట్లాడి వాళ్ళకి నైట్ డ్రెస్‌కోసం మెత్తని లాన్ బట్ట తెప్పించి కుట్టించింది. వాళ్ళు రాత్రిళ్ళు మాత్రమే అవి వేసుకు పడుకొంటారు. అలాటి బట్టలు ఊరు వెళ్ళేప్పుడు వేసుకోవడాని కయినా రాధకు లేవు. దారిద్ర్యం ఎంత భయంకరమైంది! రాధ పెదవులపై ఇంకా నవ్వు ఎలా నిలిచి ఉంది! బ్రతుకులలో లోట్లు ఉంటూనే ఉంటాయి. కనీసం ఆర్థిక సంక్షోభం అయినా లేకుండా ఉంటే చాలు అనుకొంది వనజ. వనజకి భర్త జ్ఞాపకం వచ్చాడు. కాంప్‌కి వెడితే ఏభై రూపాయలన్నా మిగుల్చుకు వస్తాడు. వచ్చేటప్పుడు ఇంట్లో ఉపయోగపడేందుకు ఏదో ఒక వస్తువు తెస్తాడు. ఇంట్లో పనితో సతమతమయ్యే తనకు ఆ వస్తువులో విలువ కాని, ఆ వస్తువు వెనక ఉండే మనసుకాని అర్థం అయేది కాదు. తృప్తిగా ఒక్క చిరునవ్వు కూడా నవ్వేది కాదు. తను విసుక్కొని కాంప్ నుంచి ఇంటికి వచ్చిన రోజంతా గగ్గోలు చేసేది. ఇప్పుడు ఊహిస్తే అనిపిస్తూంది — భర్త అలా కష్టపడక పోతే ఈ సంసారం ఎలా ఉండేదో? ఇంత ఖరీదయిన చీర శరీరానికి చుట్ట బెట్టుకొని, ఇలా మెత్తని పరుపుమీద పడుకోగలిగేదా తను! ఈ ఆర్థిక సంక్షోభాన్ని గురించే రాత్రిళ్ళు, పగళ్ళు ఉపన్యాసాలు చెప్పి చెప్పి తనని ఉద్యోగంలో చేర్పించాడు భర్త. నిజమే! పిల్లల కోసం తనూ సంపాదించవలసిందే! రాధ

తన భర్తకి మేనమామకి మరదలు కూతురు. తనతో నాలుగు రోజులయినా పరిచయం లేని వాళ్ళు, ఇంతదూరం సహాయం కోసం వాళ్ళఅమ్మ పంపిందంటే ఎటువంటి పరిస్థితిలో ఉన్నారో వనజ ఊహకు అందలేదు. భర్త ఎప్పుడు వస్తాడా? ఇదంతా ఎప్పుడు చెపుదామా? అని ఆదుర్దా పడింది వనజ. ఆలోచనలలో తెలియకుండానే నిద్రలోకి జారింది వనజ.

రాధ వంగి తన ముఖంలోకి చూస్తూ నిద్ర లేపుతూంది — "పిన్నీ, పిన్నీ!" అని.

వనజ ఉలిక్కిపడి లేచి, "ఏమిటి, రాధా?" అంది.

"నేను వెళుతున్నాను, పిన్నీ!" అంది రాధ.

కిటికీలోంచి చూసింది వనజ. ఇంకా అంబర కన్య నల్లచీర విప్పలేదు.

"అప్పుడే వెళతావా! ఇంత చీకట్లో!" అంది వనజ.

"ఫస్ట్ బసుకి వెళ్ళాలి, పిన్నీ! అమ్మ రమ్మంది" అంది రాధ.

వనజ రాధని గుమ్మందాకా సాగనంపింది. వాకిటి మెట్లు దిగుతూ, "మళ్ళీ వారం వస్తా, పిన్నీ!" అంది రాధ.

"తప్పకుండా రా!" అంది వనజ చెయ్యి ఊపుతూ. చకచకా వెళ్ళింది రాధ. వెనుతిరిగి తలుపు వేద్దా మనుకొంటూండగా వాకిట్లో రిక్షా ఆగింది. వనజ భర్త శంకరం దిగాడు. రిక్షావాడు ఒక హేండ్ బాగ్, మరో రెండు కాగితం పొకెట్లు తెచ్చి లోపల పెట్టి వెళ్ళాడు.

"అరె! మేలుకొనే ఉన్నావే! నిద్ర పోతున్నావేమో? లేపాలే అనుకొన్నాను" అన్నాడు శంకరం.

సంచి లోపల పెడుతూ, "ఇప్పు డేం ట్రైనుంది!" అంది.

"ఇప్పటి ట్రైనుటోయ్ ఇది! రాత్రి పదింమ్పావుకు రావలసింది. అదృష్టం కొద్దీ ఆలస్యం అయింది" అన్నాడు శంకరం.

"ఏం?" అంది వనజ.

"ఏం లే! చిన్న ఆక్సిడెంటు!"

"ఆక్సిడెంటా. మీకేమీ కాలేదు కదా?" అంది వనజ.

"అయితే ఇలా ఎలా ఉంటాను! అయినా, అది ఈ ట్రైనుకి కాదులే— మరో ట్రైనుకి. అందుచేత అది ఆగిపోయింది. ఊఁ పాపి లేవలేదా?" అంటూ గదిలోకి తొంగి చూశాడు. నిద్రపోతున్నారు పిల్లలు. మళ్ళీ హాలులో కొచ్చి కుర్చీలో కూర్చుని బూట్లు విప్పుకొంటూ, "నువ్వు పడుకో . . . పడుకో. మళ్ళీ పొద్దున్నే లేవటానికి విసుక్కుంటావ్— బోలెడు చాకిరీ!" అన్నాడు.

"ఫరవాలేదులెండి. మొహం కడుక్కోండి— కాస్త బ్రూ తెస్తాను" అని వంటింట్లోకి నడిచింది వనజ.

శంకరం ఆశ్చర్యపోయాడు. వనజ ప్రవర్తన వింతగా ఉందే! నిద్ర లేపినందుకు విసుక్కుంటుందేమో? అనుకొంటూంటే పైగా కాఫీకూడా తెస్తుందిట! ఏమిటో! పెద్దనగారి పద్యం జ్ఞాపకం వచ్చింది శంకరానికి. కాని, పైకి చదివితే ఈ సుఖం ఎక్కడ జారిపోతుందో అని భయం వేసింది. భార్యను పిలిచి పొట్లం ఊడదీసి —

"చూడు — ఇది అప్పడాలు వత్తే మిషను. వందలు వందలు అప్పడాలు అలా సునాయాసంగా తయారుచేసి పారేయచ్చు" అన్నాడు.

వనజ ఆ మిషను చేతిలోకి తీసుకొని అటూ ఇటూ తిప్పి చూచి— "ఇప్పుడే చేసేటట్లున్నారే! పిండి కలపనా!" అంది.

"అయ్యో! అయితే, కాఫీ కలపవా!" అన్నాడు శంకరం విచారంగా.

"మరి వెళతానండి" అని వనజ వంటింట్లోకి వెళ్ళింది. శంకరం బట్టలు మార్చుకుని, ముఖం కడుక్కుని వచ్చాడు.

రాధ కప్పుతో కాఫీ అందించింది.

"అబ్బ!ఇప్పుడు కాఫీ తాగుతూంటే— అదీ నీ చేతులతో ఇచ్చింది — ప్రాణం సుఖంగా ఉందోయ్! ఈమాటేమయిం దనుకున్నావ్? గోపాలంగాడు లేడూ?— గూడెంలో ఉండేవాడు? వాడు హఠాత్తుగా కనిపించా డొక రోజు. హోటల్ నుంచి నా బస మార్పించి నా సామానంతా వాళ్ళింట్లో పెట్టేశాడు. ఆఖరికి కాఫీకూడా హోటలులో తాగనియ్యలేదు. వాళ్ళావిడ విసుక్కోకుండా చేసింది. పైగా, మేం భోజనానికి పగలు రెండు గంటలకి, రాత్రి పదకొండు గంటలకి వెళ్ళేవాళ్ళం. టైము దొరికితే చాలు తెగ తిరిగాం. చాలా సరదాగా గడిచిపోయిందోయ్. అప్పుడే కాంప్ అయిపోయిందిటరా! ఇంకా రెండు రోజులుండరా అని వాడు గొడవ. వస్తూ వస్తూ వాళ్ళమ్మాయికి గౌను కొనిద్దామని షాపు కెళ్ళాను" అని సావిట్లోకి వెళ్ళి కాగితం పొట్లం తెచ్చి విప్పాడు శంకరం. కవరులోంచి సిల్కు చీర జర్రున జారింది.

"ఈ చీర కనపడిందోయ్— తెచ్చేశాను. నీకు ఎలా ఉంటుందో, ఏమంటావో అనుకొన్నాను గాని, నాకు బాగుందని తెచ్చేశాను" అని చీర విప్పి వనజ మీదికి గిరవాటేశాడు శంకరం.

అందుకొని నవ్వుతూ, "ఇప్పు డింత ఖరీదు పెట్టి ఎందుకు తెచ్చారండీ! పండగా! పబ్బమా!" అంది వనజ.

"ఖరీదా! నువ్వు కట్టే చీరల్లో ఇదే తక్కువది. నలభై తొమ్మిదేగా!" అన్నాడు.

"అయితేమాత్రం ఇకమీదట ఇంత ఖరీదు పెట్టి చీరలు తేవద్దండీ!" అంది వనజ.

'ఇదేం నిర్ణయం? ఏమిటి చెప్మా కథ! ఏ చీర తెచ్చినా నచ్చేది కాదు— ధర, రంగు కూడా! ఈ మాటు మెచ్చుకొంది. పైగా ధర ఎక్కువ పెట్టానట! వనజ ఇలా మారిపోయిం దేమిటబ్బా!' అనుకొన్నాడు శంకరం. వనజకి చీర పట్టుకు చూడగానే రాధ జ్ఞాపకం వచ్చింది. ఈ చీర రాధ కట్టుకొంటే ఎంత బాగుంటుంది? లేత నీలం చీరకి ముదురు నీలం అంచు. అంచునిండా జరీ పువ్వులు. చీర గుప్పిటలో కొస్తూంది. వనజ మనఃఫలకం మీద రాధ విగ్రహం నిలబడింది. రాధ ఒంటిపై నున్న వెలిసిన ఓణీ లాగివేసి, వనజ ఈ చీర కడుతూంది. తెల్లటి పాదాలపై నీలిరంగు కుచ్చెళ్ళు అలల లాగా కదులుతున్నాయి. ఒంటిపొరగా వేసిన పమిటలోంచి లీలగా శరీరం కనిపిస్తూంది. అక్కడ బంగారు రంగు నీలం కలనేత నేసినట్టుగా ఉంది. చందమామపై మబ్బు తునకలు పాకినట్టుగా ఉంది. రాధ మెడలో ఆకులు ఆకులుగా ఉన్న గొలుసు అలంకరించింది. ఎంత బాగుందో రాధ! చెవులకి మెరిసే దుద్దులు పెట్టింది. ముఖం నిండా లేవనాలు అద్ది, ఎర్రటి కుంకుమ రేఖ తీర్చింది.

మెరుపు తీగలా ఉంది రాధ. ఆమె కళ్ళలోని కాంతులు వీటన్నింటిని వెన్నెలలో ముంచుతున్నాయి. రాధని చూసుకొని చూసుకొని మురిసిపోయింది వనజ. రాధ బుగ్గపై నల్లటి చుక్క పెట్టింది. పక్కనే ఎవరో యువకుడు నిలబడ్డాడు. వనజ తనలో తనే నవ్వుకుంది. ఇది నిజంగా ఎప్పుడు చూస్తానో అనుకొంది.

చీర మడతపెట్టి పెట్టెలో దాచేసింది. రాధ సంగతి ఆయనకు చెప్పి, ఆ పిల్లకి చదువులో సహాయం చేయాలి అనుకుంది వనజ. తూరుపురేక లారుతున్నాయి. "సుఖం అంటే ఏమిటి, టీచర్?" అనే ప్రశ్న వినిపించింది.



పూబోణి

చిత్రం — పి. ఆగాచార్య (కరీంనగర్)

ఈ వేళ ఆ కథ పూర్తిగా చెప్పాలి వాళ్ళకి— అనుకొంటూ టవల్ తీసుకుని బాత్‌రూము కేసి నడిచింది వనజ.

హాలులో పేపరు చదువుకుంటున్నాడు శంకరం. పిల్లల్ని పక్కగా కూర్చోపెట్టుకొని మధ్య మధ్య వాళ్ళని ముద్దు పెట్టుకొంటూ వనజలో మార్పుకి కారణాలు వెతుక్కుంటున్నాడు. మార్పుకి తోడ్పడింది మనిషయినా, మంచి క్షణమయినా ఏదయితే నాకేం? నా క్కావలసింది మార్పు. మనిషి వాస్తవంగా ఆలోచించడం. అంతే! అనుకొన్నాడు శంకరం. ★